# పెద్దలకు మాత్రమే



## కుమారి కుంతల

# పైపైకి

**హెచ్చరిక**

**ఇప్పుడు మీరు 'సెంటర్ సెన్సేషన్' కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఠక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి. ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కాగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.**

## సెంటర్ సెన్సేషన్

రైలు కదులుతూ వుంది.

సెకండ్ క్లాస్ రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్‌లోనికి విసురుగా వచ్చాడు అతడు. 'ఫెమినా' చదువుకుంటున్న ఆమె అతడి వంక చూసింది.

అన్‌సీజన్ కావడంతో రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్ పూర్తిగా నిండలేదు. ఆమె కూర్చుని ఉన్న సీటు ఎదురెదురు ఐదు బెర్తులూ ఖాళీనే!

అతడు వచ్చి ఆమె ఎదురుగా కూర్చున్నాడు. ఓరగా ఆమె వంక చూసాడు.

అందమైన మోము సుందరంగా, సన్నని నడుము వయ్యారంగా, ఎత్తగున గుండెలు సమ్మోహనంగా, ...వైన కురులు ఆకర్షణీయంగా ...

అతడు మరోసారి చూసాడు. ఇంకొకసారి చూసాడు. దొంగచూపులు చూసాడు. దొరకకుండా చూసాడు. పల్చటి చీరలోని ఆమె అందం నగ్నంగా ఎలా ఉంటుందో ఊహించుకుని చూసాడు.

అతడి చూపులను పసిగట్టిందామె. మనసులోనే నవ్వుకుంది.

ఓరగానే అయినా పరీక్షగా అతడి వంక చూసింది. ఐదున్నర అడుగుల ఎత్తు, ఎత్తుకు తగిన లావు. ముందుకు పడే జుట్టు, పెదవుల మీద చిరునవ్వు... ఏ టెన్నిస్ ప్లేయరో ఉన్నట్టున్నాడు. ముఖం కూడా టెన్నిస్ రాకెట్‌లానే వుంది. ముద్దుగా అనిపిస్తుంది.

ఆమె తన వంక చూడడం అతడు గమనించాడు. పలకరించటం వరకు ప్రయత్నించుకున్నాడు.

"ఎక్కడి వరకూ?"

ఆమె ఏమీ చెప్తుందని అతడు అనుకోలేదు కాని ఆమె బదులిచ్చింది "విజయవాడ వరకూ" పైగా అతడిని ప్రశ్నించింది "మీరెక్కడి వరకూ?"

"చీరాల"

"నాకన్నా ముందే దిగేస్తారన్న మాట" మెల్లగా నవ్విందామె. ఆ నవ్వు అతడికి ఎంతో దగ్గరితనం కలిగించినట్టనిపించింది.

టిసి వచ్చాడు. టికెట్స్ చెక్ చేసుకుని వెళ్ళిపోయాడు.

అతడు ఆమెను మాటలలోనికి దించాడు. ఆమె కూడా అతడితో కబుర్లలో పడింది.

ఒక గంట మాట్లాడుకున్నారు అభిమానంగా, ఆప్యాయంగా, అంతకుమించి... ఆకర్షణగా... ఒకరికొకరు చాలాకాలం నుండి పరిచయం వున్నట్టు చనువుగా, దగ్గరగా...

అప్పటికి అర్ధరాత్రి అయింది.

ఇక ఆగలేమన్నట్టుగా అవతలివైపు బెర్త్‌లవారు నిద్రకు ఒరిగారు. ఆ వైపు లైట్ ఆరిపోయింది.

"లైట్ ఆర్పేద్దామా?" అతడు ప్రశ్నించాడు.

ఆమె నిశ్శబ్దంగా తలాడించింది

అతడు లైట్ ఆఫ్ చేశాడు.

చుట్టూ చీకటి... గాఢమైనది కాదు, పల్చటి చీకటి...

ఇద్దరూ బెర్త్‌ల మీద బెడ్ పరుచుకున్నారు. మెల్లగా దాని మీద నడుము వాల్చారు. కన్నులు కూడా మూసుకున్నారు. కాని... కాని ఎంతకీ నిద్ర రావటం లేదు. ఎందుకనో?

వయసులో ఉన్న యువతీ యువకులంటూ ఓపట్టు లేపోయిన సెక్స్ అనుభవాలు ఉండే నిద్దరలా పడుతుంది.

**ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ రెండో పేజీ చదువుతున్నారు.**

"నిద్రపోయారా?" పదినిముషాల తర్వాత ప్రశ్నించాడు.

"లేదు... నిద్ర రాలేదు..."

"ఎందుకని?" అతడి గొంతులో తనకు తెలియకుండానే చిలిపితనం తొంగిచూసింది.

"ఏమో" క్షణం ఆగి ఆమె అడిగింది. "మరి మీకెందుకు నిద్రపట్టలేదు"

"నిజం చెప్పమంటారా లేక అబద్ధం చెప్పమంటారా?" ఏదో సినిమాలో రామారావు పలికే డైలాగ్ అది.

"నిజమే చెప్పండి"

రైలు ఏదో చిన్న స్టేషన్ సమీపించడంతో వేగం తగ్గింది. స్టేషన్‌లోని లైట్ల కాంతి కంపార్ట్‌మెంట్ లోపలికి దూసుకువచ్చి పడసాగింది.

సంకోచంగా అరనిముషంపాటు ఉండిపోయాడు అతడు. రైలు స్టేషన్ దాటేసి వేగం పుంజుకుంది

ఇక ధైర్యంచేసి, మెల్లగా అన్నాడు. "మీలాంటి అందమైన అమ్మాయిని నేనింతవరకూ చూడలేదు. మీ అందం నన్ను పిచ్చెక్కిస్తోంది. ఆ పిచ్చి నన్ను నిద్రపోనీయడం లేదు... మీరు... మీరు ఒప్పుకుంటే..."

ఇద్దరి మధ్యా మౌనం... చాలా భయంకరమైన నిశ్శబ్దం.

అతడికి భయం కలిగింది. ఆమె... ఆమె తన మాటలకు హర్ట్ కాలేదు కదా! ఆ ముఖంలోని భావాలు చదివే అవకాశం లేకుండా చుట్టూ చీకటి... తను పొరపాటున మాట జారేసాడు, బాధపడ్డాడు అతడు.

ఆ భావం అతడిని నిలువనీలేదు. ఆ నిశ్శబ్దం భరించలేకపోయాడు. అందుకే "సారీ! మీ మనసును నొప్పించి వుంటే..."

'నో! నో!" అతడి మాటలను మధ్యలోనే కట్ చేసిందామె. "మీరు నా మనసును నొప్పించలేదు. ఇట్స్ ఎ కామన్ థింగ్"

"అంటే?" అతడి గొంతులో విస్మయం. ఏదో జరగబోతున్నదన్న ఆతృత. ఉప్పెనలా ఎగిసిపడుతున్న ఆనందం...

"మీరూ చాలా అందమైనవారు. మిమ్మల్ని చూడటంతోనే నా మనసు కూడా తియ్యని స్పందనకు లోనయింది. ఐ లైక్ యూ వెరీమచ్..."

ఆమె నోటి నుండి ఆ మాటలు వెలువడ్డ మరుక్షణం అతడు తన బెర్త్ మీద లేడు.

ఇద్దరూ ఒక్క బెర్త్ మీద...

"వద్దు" గొణిగిందామె.

"ప్లీజ్" బ్రతిమిలాడాడు అతడు.

"మీ మగాళ్ళంతా ఇంతే, కాస్త చనువిస్తే చాలు — పూర్తి అధికారం చెలాయించ చూస్తారు"

"అధికారం చెలాయించేది, ఇద్దరి ఆనందం కోసమే కదా"


"తప్పు చేస్తున్నామేమోనని భయంగా ఉంది"


ఆమె మనసు మార్చుకుంటుందేమోనని అతడికి భయంవేసింది.

"తప్పు — ఇది తప్పు కాదు. వయసు ఉరవడికి అడ్డుకట్ట వేయకూడదు..." ఏదేదో మాట్లాడాడు అతడు. అంతే తప్ప. ఒక్క మాట మాత్రం అతడి నోట వెంట రాలేదు. అది—

"నువ్వు నాకు నచ్చావు. సర్వం సమర్పిస్తున్నావు కాబట్టి నేను నిన్ను పెళ్ళాడుతాను"

అతడు తనను ఆ కార్యం కోసం వప్పించటమే తప్ప, నిజమైన ప్రేమ కనబరచకపోవడం ఆమె





**ఇప్పుడు మీరు 'సెంటర్ సెన్సేషన్' కథ మూడవ పేజీ చదువుతున్నారు.**

గమనించింది. మరి నిజమైన ప్రేమికులు ప్రేయసిని పెళ్ళి చేసుకుంటాననే అంటాడు.

"ఐ లవ్ యూ... ఐ లైక్ యూ..." ఎంత హిపోక్రసీ ఉందా మాటలలో.

అయినా ఆమె అతడిని వారించలేదు.

అంతే!

గంటలు నిముషాలుగా, నిముషాలు క్షణాల్లా మారిపోయాయి.

ఆ బెర్త్‌ల మధ్య గాలి వేడిగా నిట్టూర్పుసాగింది. చీకటి కళ్ళింతలు చేసుకుని చూస్తుందా దృశ్యం!

రైలు ప్రయాణంలో మెల్లని కుదుపులు, తోడు లయబద్ధంగా కదలిక... అందుకే చాలామంది రైలు ప్రయాణంలో అలాంటి అనుభవం కోరుకుంటారు. ఆ అనుభూతి చాలాకాలం ఉండిపోతుంది.

అతడు పక్కకు వాలాడు. చీకటిలో కూడా అతడి కళ్ళు అనుభూతి తాలూకూ పారవశ్యంతో సంతోషంగా మెరుస్తున్నాయి. 'తనొక కన్నెపిల్లను పొందాడు' తన 'మిగతా' అనుభూతులతో పోల్చుకుంటే ఈ అనుభూతి అందమైనది, అపురూపమయినదీను... అతడికి చాలా తృప్తిగా అనిపించింది.

మరి ఆమెకు...??

రైలు చీరాల స్టేషన్ సమీపించింది. అతడు తన లగేజి సర్దుకుని నిలబడ్డాడు. ఆమె వంక అభిమానంగా చూస్తూ "నాకొక తీపి అనుభూతిని కలిగించిన మిమ్మల్ని ఏనాటికీ మరిచిపోలేను" అన్నాడు.

"వెల్‌కమ్" నవ్విందామె.

రైలు స్టేషన్‌లో ఆగింది. ఆమెను చివరిసారిగా గట్టిగా కౌగిలించుకుని పెదవులపై ముద్దు పెట్టుకున్నాడు.

తను దిగవలసిన స్టేషన్ ఎంతో త్వరగా వచ్చేసినట్టనిపించి, రైలు డ్రైవర్‌ని తిట్టుకుంటూ కిందకి దిగాడు.

దిగాక కొద్ది క్షణాలు అతడి మనసు చాలా బాధపడింది. "పాపం! ఆ అమాయకురాలిని తను మోసం చేశాడు. తనకు సుఖవ్యాధి ఉందని తెలుపకుండానే సంగమించాడు. ఏం చేయను! ఆ అందం చూస్తూ తను ఊరుకోలేకపోయాడు..."

వెళుతున్న రైలులో బెర్త్ మీద పడుకుని తిరిగే సీలింగ్ ఫ్యాన్ వంక చూస్తూ ఆమె కూడా అనుకుంది.

"పాపం! ఆ కుర్రాడు చాలా మంచివాడిలా ఉన్నాడు. తనకు 'సిఫిలిస్' ఉందని తెలిసి ఉంటే అతడు చచ్చినా తనతో కలిసేందుకు ఒప్పుకుని ఉండి ఉండేవాడు కాదు. ఏం చేయను. ఎదురుగా యువకుని, మంచి అవకాశాన్ని తను వదులుకోలేకపోయింది. పాడు కోరికను అణచుకోలేకపోయింది..."

వచ్చేవారం మరో
సెంటర్ సెన్సేషన్ ★